


సూర్య
దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం 15 అక్టోబర్ 2024







# దసరా సెలవుల అనంతరం పాఠశాలల పునః

- ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో శానిటేషన్ కార్యక్రమం పగడ్బందీగా అమలు చేయాలి.
- కలెక్టరేట్ కార్యాలయంలో ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం అమలు.
- మెదక్ జిల్లాలో ఇందిరమ్మ కమిటీలను రెండు రోజులలో ఏర్పాటు.
- గ్రామ సభలు ఏర్పాటు ద్వారా అర్హులను గుర్తింపు.
- అధికారులను ఆదేశించిన మెదక్ జిల్లా : కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 4లో

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 5లో

## నాలుగు సంవత్సరాల సమస్య పరిష్కారం
## రైతులకు పట్టాదారు పుస్తకం అందజేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...నాలుగు సంవత్సరాలుగా ధరణి పోర్టల్ సమస్య కారణంగా పట్టాదార్ పాస్ పుస్తకం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న రైతు కుటుంబాలకు సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన కొల్ల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, బల్వంత్ రెడ్డిలు గత నాలుగు సంవత్సరాలుగా ధరణి అమల్లోకి వచ్చినప్పటి నుండి నూతన పట్టాదారు పాసుపుస్తకం రాకపోవడంతో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమే పలుమార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ధరణి పోర్టల్ సమస్య కారణంగా సమస్య పరిష్కారం కాలేదు. గత రెండు నెలల క్రితం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ముగ్గురు రైతులు తమ సమస్యను కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి తీసుకెళ్లారు. పట్టాదారు పాసుపుస్తకాలు అందగా ఎంతో మంది రైతులు ప్రభుత్వ పథకాలకు నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గంగారం గ్రామానికి చెందిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చేలా చర్యలు తీసుకొని సోమవారం రైతులకు తన చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. దీంతో పట్టాదారు పాసుపుస్తకాలు అందుకున్న రైతులు లక్ష్మారెడ్డి, కొల్ల రామిరెడ్డి ,బల్వంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. తమతో పాటు తమ గ్రామ రైతుల సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కి రైతులు విజ్ఞప్తి చేశారు.

## అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు

రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ దసరా పండుగ విజయదశమి సందర్భంగా నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య అందోల్ నియోజకవర్గం లోని చౌటకూర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు



# వాస్తుశిల్పికి సృజన అవశ్యం



మిగతా 5లో

# అభివృద్ధితో పోటీపడాలి

: ఏసిపి .మధు



మిగతా 5లో

# విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నిజాంపేట్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ రాపర్తి గ్రామంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప నాయకుడు వారు మన దేశానికి చేసిన సేవ ఏప్పుడు మర్చిపోలేనిది మనం ప్రతి ఒక్కరం వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాను ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేష్ హనుమ%శీ%డ్లు శ్యామ్ శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ నాయకులు జైపాల్ రేంజర్ల రాజేష్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు రాపర్తి గ్రామ ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున తదితరు పాల్గొన్నారు

# సికింద్రాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సికింద్రాబాద్ పాస్ పోర్ట్ ఆఫీస్ సమీపంలోని కుమరి గూడ లోని ముత్యాలమ్మ గుడిలోకి సోమవారం తెల్లవారు జామున గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి అమ్మవారి విగ్రహాలను ధ్వసం చేశారు. దీనిని గమనించిన స్థానికులు వారిలో ఒకరిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారి స్తున్నారు. కాగా వందలాది హిందూ సంఘాల నేతలు కార్యకర్తలు గుడి వద్దకు చేరుకుని నిందితులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు.... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 200 మంది పోలీసులు మోహరించి పరిస్థితి సమీక్షిస్తున్నారు. కాగా విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి ముంబైకి చెందిన సలీం సల్మాన్ ఠాకూర్ గా పోలీసుల దర్యాప్తులో తేలింది. అతని నుండి మరిన్ని వివరాలను సేకరించడానికి పోలీసులు నిందితుడిని ప్రశ్నిస్తున్నారు.

సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ నార్త్ జోన్ పరిధిలో ఇలాంటివి జరగడము మంచి పరిణామము కాదని, దోషులు ఎంతటి వారైనా వెంటనే శిక్షించాలని,దొరికిన వ్యక్తి వద్ద నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకొని ఇంకా ఎవరెవరు ఇందులో ఉన్నారో వారిని కూడా పట్టుకుని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డైమండ్ చేశారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

హైదరాబాద్ నగరంలో హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని, కొంతమంది మతోన్మాద శక్తులు దాడికి పాల్పడి మతః కల్లోలాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొన్ని రోజుల్లోనే హైదరాబాద్ నగరంలో ఇది నాలుగో సంఘటన అని, ఇలా జరగడం బాధాకరమన్నారు.హిందూ దేవాలయాలపై విగ్రహాలపై దాడి చేసిన వారు దొంగతనాలు చేయడానికి వచ్చారని కొంత మంది పోలీసులు.... మరి కొంత మంది పోలీసులు మతిస్థిమితం లేకుండా దాడులు చేస్తున్నారని చెప్పడం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నగరంలో హిందూ పండుగలు జరుపుతున్న వేళ రాత్రి పది దాటిన తర్వాత డీజేలు, సౌండ్ సిస్టం పెడితే కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసులు ఇలాంటి సంఘటనలు జరిగితే ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ ఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారైనా అరెస్టు చేసి వారి వెనుక ఎవరెవరి హస్తము ఉన్నదో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గద్దర్ సినిమా అవార్డులపై కమిటీ సమావేశం

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : గద్దర్ సినిమా అవార్డుల ఎంపికపై విధివిధానాలు ఖరారు చేయడానికి సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అవార్డుల కమిటీ చైర్మన్ బి. నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ దిల్ రాజు, సలహా మండలి సభ్యులు తమ్మారెడ్డి భరద్వాజ, గుమ్మడి వెన్నెల, తనికెళ్ళ భరణి, డి. సురేష్ బాబు, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాది రెడ్డి, హరీష్ శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్, రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి హనుమంత రావు, ఏక్సిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు లు పాల్గొన్నారు.

## ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలి

**- అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి**

**-జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణికి 78 ఆర్జీలు**





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి సంబంధిత అధికారులను ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి తో పాటుగా అడిషనల్ కమిషనర్లు యాదగిరి రావు, వెను గోపాల్ రెడ్డి అడిషనల్ సి సి పి గంగాధర్ విజ్ఞప్తులను స్వీకరించారు. ఆయా ఆర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా నళిని పద్మావతి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా (6) విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 26 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 12, ట్యాక్స్ సెక్షన్ 06, సి.ఈ మెయింటెనెన్స్ 02, ఎఫ్.ఏ సెక్షన్ 02, ఎస్టేట్, అడ్వర్టైజ్ మెంట్, హెల్త్, ఎల్.డబ్ల్యూ.ఎస్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయి.

జిహెచ్ఎంసి పరిధిలో ఆరు జోన్లలో మొత్తం 52 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 25, సికింద్రాబాద్ జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 05, చార్మినార్ జోన్ లో 04, శేరిలింగంపల్లి జోన్ లో 03, ఖైరతాబాద్ జోన్ లో ఒక అర్జీ వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజీ డా.రాంబాబు, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, సి.ఈ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, ఈ.వీ.డి.ఎం ఏసిపి సుదర్శన్, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -14 క్రికెట్ పోటీల్లో విజేతగా డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ







హైదరాబాద్, మేజర్‌న్యూస్: డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -12, అండర్-14 క్రికెట్ ఫైనల్ పోటీలు సోమవారం మోతీనగర్‌లోని డాన్‌బాస్కో స్కూల్‌లో నిర్వహించారు. డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీకి కోచ్‌గా బెంజిమెన్ వ్యవహరించగా అండర్-14 ఫైనల్ పోటీల్లో విజేతగా నిలిచారు. అండర్-12 క్రికెట్ ఫైనల్ పోటీలో సురేశ్ క్రికెట్ అకాడమీతో టీమ్‌తో డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ టీమ్ తలపడగా సురేశ్ క్రికెట్ అకాడమీ టీమ్ మ్యాచ్ గెలిచి కప్ సొంతం చేసుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా స్వానిక్, బెస్ట్ బౌలర్‌గా మౌర్య, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విక్రాంత్‌లు నిలిచారు. అండర్-14 క్రికెట్ ఫైనల్ పోటీలో దీక్షిత్ క్రికెట్ అకాడమీ టీమ్‌తో డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ తలపడగా డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ టీమ్ మ్యాచ్ గెలిచి కప్ సొంతం చేసుకున్నారు. అండర్-14లో గెలిచిన టీమ్ 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 193 పరుగులు సాధించగా ప్రత్యర్థి టీమ్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 190 పరుగులు మాత్రమే చేసి మ్యాచ్‌ని ఓడిపోయారు.డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ నుంచి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా కెప్టెన్ సిద్ధార్థ, బెస్ట్ బౌలర్‌గా ఆర్య హరినాథ్‌రెడ్డిలు నిలిచారు. ఈసందర్భంగా డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ కోచ్ బెంజిమెన్ మాట్లాడుతూ అండర్-14 క్రికెట్ పోటీల్లో తన టీమ్ విజేతగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందని, తన క్రికెట్ ప్లేయర్ల కష్టానికి ప్రతిఫలం దక్కిందని, ఇలానే కొనసాగుతూ మరిన్ని మ్యాచ్‌లలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లుగా తెలిపారు. తమ పిల్లలకు క్రికెట్‌పై ఉన్న మక్కువను గుర్తించి వారిని ప్రోత్సహించి, పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు పిల్లల తల్లిదండ్రుల సహకారం అందించిన ందుకు ఈసందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు తన డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ తరపున మరిన్ని పోటీల్లో పాల్గొని క్రికెట్ ప్లేయర్లను మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. గెలిచిన అనంతరం నిర్వహించిన సంబురాల్లో అండర్-14 ఫైనల్ కప్‌ను డాన్‌బాస్కో క్రికెట్ అకాడమీ టీమ్‌కు కోచ్ బెంజిమెన్ చేతుల మీదుగా అందించగా పిల్లలు గెలిచిన ఉత్సాహంతో కేరింతలు కొడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కోచ్ బెంజిమెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి లో వచ్చిన ధరఖాస్తులన్నీ త్వరితగతిన పరిష్కరించాలి

**- ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. -ప్రజావాణి కి 35 దరఖాస్తులు...జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వివిధ సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తు చేసుకున్నవారి అర్జీలను ఏ మాత్రం పెండింగ్ లో ఉంచకుండా వచ్చే వారం లోగా అన్ని పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35, అందులో సెర్వే ల్యాండ్ రికార్డు 4, రెవిన్యూ 17, పంచాయతీ రాజ్ 2, డి ఆర్ డి ఏ 4, మెప్మా 3, మునిసిపల్ 01, సంక్షేమ శాఖలు 2, పోలీస్,01 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మృతి



మునిపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ అద్యమకారుడు, మునిపల్లి మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు అల్లం నవాజ్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి బిక్షపతి మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ తదితరులు తాటిపల్.

## దుర్గమ్మ తల్లి అందరినీ చల్లగా చూడు



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండలంలోని పొత్తంశెట్టిపల్లి గ్రామంలోని దుర్గ భవాని నిమజ్జన వేడుకలో దు-ర్గమ్మకు పూజ చేసిన గాలి అనిల్ కుమార్ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని, అమ్మవారి కృపా కటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ గారుఅమ్మవారిని కోరుకున్నారు. ఆదివారం నాడు నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి గుమ్మడికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆదిశక్తి, పరాశక్తి అయినటువంటి దుర్గామాతను నమ్ముకుంటే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టై ఐశ్వర్యాలతో తులాతుగుతారని అన్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు, తాజా మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు, ఏడుపాయల్ మాజీ డైరెక్టర్ యాదగౌడ్, నాయకులు పుల్లబోయిన దుర్గేష్, గౌరి శంకర్, మల్లేశం, దయాకర్ గౌడ్, రాములు, యెగొండ మరియు దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు యూవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

## జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్.. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా జిల్లాలోని సిఐలు ఎస్ఐలకు ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ .. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో సోమవారం కల్హేర్ మండల పరిధిలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన ఎల్లవ్వ ఆస్పత్రిలో ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం బాధితునికి అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో యం.తుకారాం మండల నాయకులు మచ్చేందర్ గోవింద్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ధరణి పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. ...ధరణి పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో పరిష్కరించడానికి జిల్లాలోని సమస్త రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై యున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ధరణి పెండెన్సీ నివేదికలపై సంబంధిత జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పెండెన్సీ పై సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా అతి త్వరలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలన్నారు ప్రతి సోమవారం నాడు అన్ని తహశీల్దారు కార్యాలయాలలో , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలందరూ , ధరణి సమస్యలు ఉంటె సంబందిత తహశీల్దారు లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో సోమవారం



రోజున ప్రజావాణిలో సంబందిత కార్యాలయాలలో సంప్రదించుకునేలా ప్రజలకు అవకాశం కల్పించాలన్నారు

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: రైతులందరూ దళారులకు ధాన్యాన్ని అమ్మి మోస పోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలల్లోనే ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధరను పొందాలని నారాయణరావుపేట ఎంపీడీవో శ్రీరాములు అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల పరిధిలోని కోదండరావు పల్లి గ్రామంలో ఆయన ఎంపీ ఓ శ్రీనివాసరావు, ఏపీఎం చంద్రం, సి ఏ హేమలతలతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కష్టం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులందరూ తమ వడ్లను తేమశాతం లేకుండా ఎండపెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.

# పంచాయతీ కార్యదర్శి , గ్రామ ప్రత్యేక అధికారి, ఎం పి ఓ లకు షోకాజ్ నోటసులు.

# పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట జూనియర్ పంచాయతీ కార్యదర్శి సర్వ నాగలక్ష్మి, ఎంపీఓ ఇందిరమ్మ, సంజీవరావుపేట గ్రామ ప్రత్యేక అధికారి ,నారాయణఖేడ్ వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి కె వెంకట్ రెడ్డి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ని ఆదేశించారు. నారాయణఖేడ్ మండలంలోని సంజీవరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో రక్షిత మంచినీటి సరఫరా లో నిర్లక్ష్యం కారణంగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే . ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి ని జిల్లా అధికారులు సస్పెన్షన్ చేశారు.

బాధితులకు వైద్య సహాయం అందించడం రక్షిత మంచినీరు సరఫరా కోసం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకోవడం లో పంచాయతీ కార్యదర్శి విఫలం చెందడం ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడం లో విఫలం చెందడం, గ్రామ పంచాయతీ పరిధిలో రక్షిత మంచినీటి సరఫరా పనులు పర్యవేక్షించడంలో విఫలం చెందడం కారణంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ఫిక్షన్ 43 ( 5) ప్రకారం పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఎం పి ఓ ఇందిరమ్మ,

గ్రామ ప్రత్యేక అధికారి కే .వెంకటరెడ్డి లుకు సోకజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీఓపై, గ్రామ ప్రత్యేకాధికారి పై ఎందుకు చర్య తీసుకోకూడదు వెంటనే జిల్లా పంచాయతీ అధికారికి వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. సస్పెన్షన్ గడువు మూసే వరకు పంచాయతీ కార్యదర్శి హెడ్ క్వార్టర్లు అందుబాటులో ఉండాలని షోకాజ్ నోటీసు లో ఆదేశించారు.

# దసరా సెలవుల అనంతరం పాఠశాలల పునః

- ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో శానిటేషన్ కార్యక్రమం పగడ్బందీగా అమలు చేయాలి.
- కలెక్టరేట్ కార్యాలయంలో ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం అమలు.
- మెదక్ జిల్లాలో ఇందిరమ్మ కమిటీలను రెండు రోజులలో ఏర్పాటు.
- గ్రామ సభలు ఏర్పాటు ద్వారా అర్హులను గుర్తింపు.
- అధికారులను ఆదేశించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ దసరా సెలవుల అనంతరం ప్రభుత్వ, అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో పునః ప్రారంభమవుతున్న తరుణంలో శానిటేషన్ పై చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్ రాహు రాజ్ అధికారుల ఆదేశించారు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమంపై పలు శాఖల అధికారులకు సూచన చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అందించేందుకు అధికారులు చొరవ చూపాలని, దసరా సెలవులు ముగించుకుని జిల్లాలో ప్రభుత్వ మరియు సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు ప్రారంభమవుతున్న తరుణంలో ఫ్రైడే డ్రై డే గా చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని అన్నారు . కలెక్టరేట్ కార్యాలయంలో పలు శాఖలకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం పగడ్బందీగా అమలు చేయనున్నట్లు. ప్రతి ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.






.ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటులో భాగంగా అకాల వర్షాల వలన కూలిన పోయిన ఇండ్లకు, మొత్తంగా ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి రిజర్వేషన్ ప్రతిపాదికన వారికి మొదటి ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామ సభ పెట్టీ అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేసి .కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామ పంచాయతీ,మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ కమిటీల మార్గదర్శకాలను చదవాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను కేటాయించినున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎంపికైన లబ్ధిదారులకు మూడు దశల్లో ఐదు లక్షలను ప్రభుత్వం చెల్లించనుందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది అన్నారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీనే కార్యకర్తలకు అండగా ఉంటుంది

### మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్...పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా. సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ రూ. 4,00,000/- విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు,యాదగిరి సతీమణి మార్గం లక్ష్మి లకు సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు.ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అంజ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యమ్ లావణ్య రెడ్డి. మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, రాజేశ్వర్ రావు, యువ నాయకులు వినయ్, అనిల్, హరీష్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన

# వాస్తుశిల్పికి సృజన అవశ్యం

### గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ నిపుణుల ఉద్బోధ

పటాన్ చెరు మేజర్ న్యూస్....నిర్మాణ రూపకల్పన (ఆర్కిటెక్చరల్ డిజైన్)లో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలు అవశ్యమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐడీ) నిపుణులు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ విద్యార్థులు ఇటీవల లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ లో ఐఐఐడీ నిర్వహించిన ఐత్రీ సిరీస్ ఐదవ ఎడిషన్ లో పాల్గొన్నారు. ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అనుభవజ్ఞులైన నిపుణుల మధ్య వారధిగా ఈ కార్యక్రమం పనిచేయడమే గాక, వారి నుంచి నేర్చుకోవడానికి, నిపుణులతో కొంత సమయం గడపడానికి తోడ్పడింది. నవీన్ పానుగంటి. షమిలా మీరన్, అమిత్ షాలతో సహా పేరొందిన ఆర్కిటెక్ట్ లు తమ





వృత్తిపరమైన ప్రయాణాలు, డిజైన్ మెళకువలను విద్యార్థులతో పంచుకున్నారు. తరువాతి తరం వాస్తుశిల్పులను ప్రేరేపించడం, విద్యావంతులను చేయడం యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలకు వారు వివరణాత్మక జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. అంతే కాక, గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ విద్యార్థి సభ్యత్వ ధృవీకరణ పత్రాలను ఇవ్వడం విశేషం. ఆర్కిటెక్చరల్ ఎడ్యుకేషన్, ప్రొఫెషనల్ ఎదుగుదల.. రెండింటినీ ప్రోత్సహిస్తూ ఐఐఐడీ, గీతం ఆర్కిటెక్చర్ స్కూలు మధ్య కొనసాగుతున్న సహకారంలో ఇదో మైలురాయిగా నిలిచిపోనుంది. విద్యార్థులు, నిర్మాణ సంస్థల మధ్య సంబంధాలను పెంపొందించడంలో ఇది మరో విజయవంతమైన చొరవగా గుర్తించబడింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



మర్కుక్ మేజర్ న్యూస్ :ఐకెపి కొనుగోలు కేంద్రం ద్వారా రైతుల నుండి వడ్లను కొనుగోలు చేసి సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. సన్నాలకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి, ఐకెపి సిసి కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, ప్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు, ఐకెపి నిర్వాహకులు సంతోష, కవిత, నాయకులు, సుధాకర్ రెడ్డి, రాములు, రమేష్, బాలచంద్రం, రఘుపతి రెడ్డి, బాలనర్సయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా దుర్గా మాత శోభయాత్ర

### గోనెమ్మ బస్తీ లో ఘనంగా దుర్గామాత నిమర్జనం



పటాన్ చెరు మేజర్ న్యూస్....శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని పఠాన్ చేరు పరిధిలోని గోనెమ్మ బస్తీ లోని గోనెమ్మ యూత్ అసోసియేషన్ ఆధర్వము లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో పూజలు అందుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలచే కోలాటాలు, యువకుల నృత్యాలతో శోభాయాత్ర ఘనంగా సాగింది. ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ, అమ్మవారి చల్లని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలత ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,గుండమొల్లరాజు,యూత్ ప్రెసిడెంట్ నాయికోటి భూపాల్,పోచారంమనోజ్ కుమార్ పల్లాటి సాయి, నర్సింగ్ రావు, మన్నే మహేష్, వెంకటేష్,మేకలదత్తు, హరీష్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

### ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్



అమీన్ పూర్ మేజర్ న్యూస్. ....శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో పూజలు అందుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలచే కోలాటాలు, యువకుల నృత్యాలతో శోభాయాత్ర ఘనంగా సాగింది. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...అధికారులు వెంటనే స్పందించాలి.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి 35 దరఖాస్తుల స్వీకరణ సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 35 దరఖాస్తులు.రైతు రుణమాఫీ-02, పింఛన్లు-01, భూ సమస్యలు- 15 2బిహెచ్కె -01,ఇతర సమస్యలు-16 ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయరామరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం.. సిద్దిపేట మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..

పెద్ద శంకరంపేట్ .. మేజర్ న్యూస్ : మాజీ జెడ్పిటిసి విజయరామరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ లో మాజీ జెడ్పిటిసి విజయరామరాజు మృతి చెందడంతో భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అంత్యక్రియల్లో మాజీ మంత్రి పాల్గొని కుటుంబ సభ్యులకు ఓదార్చారు. పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.. అంత్యక్రియల్లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి విజయరామరాజు పాడెను మోసారు.. ఎమ్మెల్సీలు షేర్ సుభాష్ రెడ్డి.. యాదవ రెడ్డి.. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు.. మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి. పద్మ దేవేందర్ రెడ్డి.. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ . శివకుమార్. డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మురళి పంతులు.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. మండల కాంగ్రెస్



పార్టీ నాయకులు రాయిని మధు.. నారా గౌడ్.. ఆర్యన్ సంతోష్ కుమార్... సంగమేశ్వర్. ఆయా గ్రామాల మాజీసర్పంచ్ లు.. ఎంపీటీసీలు.. అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధితో పోటీపడాలి : ఏసిపి .మధు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఏసిపి మధు తెలిపారు.సోమవారం రోజున చిన్నకోడూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో శాంతి సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చిన్న చిన్న సంఘటన జరిగినప్పుడు అందరూ కలసి ఐక్యమత్యంగా ఉంటూ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరో చెప్పుడు మాటలువిని ఐక్యమత్యాన్ని చెడగొట్ట వద్దని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం తప్పకుండా ఉంటుందన్నారు. అనుకోకుండా అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని అన్నారు.. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఉన్నతనమైన ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, గ్రామ పెద్దలు ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల పెద్దలు నాయకులు తదితరులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మర్యాదపూర్వకంగా సిపి నీ కలిసిన

## వన్ టౌన్ ఎస్హెచ్...వాసుదేవరావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.... సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వాసుదేవరావు సోమవారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధ ను కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపి ఆయనను అభినందించారు.అనంతరం సిపి మాట్లాడుతూ శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలనీ అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని అన్నారు .గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అన్నారు .పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# పెద్ద శంకరంపేట్ మాజీ జెడ్పిటిసి అనారోగ్యంతో మృతి







పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకర్పేట మండల మాజీ జెడ్పిటిసి విజయరామరాజు అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా మంచి గుర్తింపు పొందిన నాయకుడిగా సేవలందించారు.. అనంతరం మల్కాపూర్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం జడ్పిటిసి టికెట్ ఇవ్వడంతో జడ్పిటిసిగా గెలుపొందారు.. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు చేశారు.. ఆయన ఆకస్మగంగా మృతి చెందినముతో పెద్ద శంకరం పేటలో పలు వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.. మల్కాపూర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.. అంత్యక్రియలో అధిక సంఖ్యలో మండల పరిధిలోని ఆయా పార్టీల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు..

# ప్రజావాణికి 29 దరఖాస్తులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్... సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని ,సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక ఈ ప్రజావాణి అన్నారు. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 29 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ , డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చిలకలగూడాలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చర్యలు తీసకోని అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్‌లో ఎక్కడచూసినా అక్రమ నిర్మాణాలే చిలకలగూడాలోని కింది బస్తీలోని సాయిబాబా వీధిలో అక్రమ నిర్మాణం ఇష్టానుసారంగా కొన సాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా వచ్చి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకొని పరిమితులు లేని అంతస్తులను ఆపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

### టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్– ఎస్.ముజీబ్‌హుస్సేనీలకు దసరా పండుగ శుభాకాంక్షలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దసరా పండుగను పురస్కరించుకుని టి.ఎన్.జి.ఓస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్)లకు సోమవారం నాంపల్లిలోని కేంద్ర సంఘం ప్రధాన కార్యాలయంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. లక్ష్మణ్,కార్యదర్శి బుచ్చిరెడ్డి,కార్యవర్గ సభ్యులు,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు ఓమర్‌ఖాన్,కె. శ్రీనివాస్,వైదిక్,సభ్యులు ముఖీం,నల్లవ తరగతి సంఘం నేతలు ఖాదర్ బిన్ హసన్,ఇ.ఎస్.టి. యూనిట్ నేత రాజు, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ నేతలు ఫెరోజ్ అహ్మద్, ముజాహిద్, ప్రియ,సుదర్శన్, లక్ష్మీపతి,ఎజాజ్, సాధిఖ్,అథీఖ్,నవీన్‌లుకల్సి,కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను ప్రత్యేకంగా శాలువాకప్పి,ఘనంగా సత్కరించి, పూలబోకే అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శైలజ శిమ్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్నిహోత్ర కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఓం పరంపర వ్యవస్థాపకురాలైన శైలజ శిమ్మ ఆధ్వర్యంలో సోమవారం అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్నిహోత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో లోకహితార్థమై అష్టోత్తర శత కుండాత్మక భగవద్గీత అగ్నిహోత్రం నిర్వహించడం జరిగిందని శైలజ శిమ్మ తెలిపారు. ఇటువంటి వినూత్నమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకమైన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసుకున్నామని జ్యూరీ సభ్యుడు టీవీ అశోక్ కుమార్ ప్రకటించారు. రికార్డు నమోదు పత్రాన్ని ఓం పరంపర సంస్థ నిర్వాహకురాలు శైలజ శిమ్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్, శ్రీరామ్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్, బి.వి.ఆర్ ఐటి హైదరాబాద్ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ కే కవిత, విశ్వ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు గంప సుధాకర్, దేవాలయం ధర్మకర్తలు సిహెచ్ సోమేశ్వర్, కే ఎస్ వి రామారావు, జి రామస్వామి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సామూహిక అగ్నిహోత్రం జరిపించడంపై పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రకృతికి సమాజానికి మానవాళికి ఉపయోగపడే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా జరగాలని ఆకాంక్షించారు.

## త్రో బాల్ క్రీడాకారిణి స్వాతికి ఎంపీ అనిల్ కుమార్ అభినందనలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఇటీవల ఇంటర్నేషనల్ త్రోబాల్ ఫెడరేషన్ ద్వారా త్రోబాల్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించిన క్రీడాకారిణి ఎ.స్వాతిని ఎంపీ (రాజ్యసభ) ఎం.అనిల్ కుమార్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా తనను కలిసిన స్వాతిని ఆయన ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎ.మనోజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి నిమజ్జన వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని హుడా సాయి కాలనీ లో డప్పు చెప్పులు, వివిధ కళాకారుల నాట్య ప్రదర్శనతో అంగరంగ వైభవంగా నిర్వహించిన అమ్మ వారి నిమర్జన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు దీపావళి శ్రవణ్, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మొగులయ్యకు అండగా రాచకొండ కమిషనర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: పద్మశ్రీ కిన్నెర మొగులయ్యకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గోడలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేయడంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఎల్ బి నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మొగులయ్యను కలిసి సమస్య వివరాలను తెలుసుకున్నారు. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని హామీ ఇచ్చారు. అనంతరం కమిషనర్ మొగులయ్యను గౌరవ పూర్వకంగా సన్మానించారు. ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సీఐ నాగరాజు ఎస్సై లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ప్రజా ఉద్యమాలకు ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటు : కేటీఆర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :దేశంలోని ప్రజా ఉద్యమాలకు ప్రొఫెసర్ సాయిబాబా మరణం తీరని లోటు అని కేటీఆర్ అన్నారు. సోమవారం మౌలాలిలోని ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 'ఆరాధన' పద్యనాటకోత్సవాలు ప్రారంభం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో 5రోజుల పద్యనాటకోత్సవాలు త్యాగరాయగానసభలో ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజు 'ద్వారక , మయసభల ఘట్టం'ను ప్రద ర్శించారు. ఎం.సాళ్వాచారి దర్శకత్వం వహించారు. బి.నారాయణస్వామి, ఎం.సాళ్వాచారి-లను ఈ కార్యక్రమంలో ఆత్మీయంగా సత్కరించారు. టి.బాబురాజు (శ్రీకృష్ణుడు), బి.నారాయణస్వామి (అర్జునుడు),ఎం.సాళ్వాచారి(దుర్యోధనుడు), గంగాధర్ (హార్మోనియం), వెంకటస్వామి(ఆహార్యం)..పాల్గొన్నారు. వేణుగోపాల్, నరేశ్‌ల మిమిక్రీ అలరించింది. లోకం కృష్ణయ్య, రమణాచారి ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్....

**- పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ - లబ్ధిదారునికి చెక్కులు అందజేత**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ కు చెందిన శివ శంకర్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5,00,000 /- ఐదు లక్షలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు సోమవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నివాసంలో లబ్ధిదారునికి చెక్కును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నదని కొనియాడారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందిన బాధితులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించండి: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. సోమవారం ఆమె, జోనల్ కమీషనర్ రవి కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అనేక కాలనీలలో రోడ్, కమ్యూనిటీ హాల్స్ పనులు చాలా రోజుల నుండి పెండింగులో ఉన్నాయని, త ఈ పనులకు అవసరమైన నిధులను మంజూరు చేసి వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలికర్ శైలేందర్, మౌలాలి డివిజన్ జాయింట్ సెక్రటరీ గోలికర్ దినేష్ కుమార్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. –(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# గచ్చిబౌలిలో వస్త్రం బై సింఘానియాస్‌ను ప్రారంభించిన మిస్ యూనివర్స్ ఏపి చందన జయరామ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్వచ్ఛమైన చేనేత నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన సింఘానియా వారసత్వం నుండి గచ్చిబౌలిలోని ది ప్లాటినా లో ఏర్పాటైన వస్త్రం బై సింఘానియాస్ మొదటి స్టోర్ ను మిస్ యూనివర్స్ ఆంధ్రప్రదేశ్ 2024 చందన జయరామ్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా చందనా ఇక్కడి షోరూంలో కొలువుదీరిన ఫ్యాషన్ వస్త్రాలను తిలకిస్తూ సందడి చేశారు.మీడియాతో చందనా జయరామ్ మాట్లాడుతూ సమగ్రమైన షాపింగ్ అనుభవాన్ని అందిచేందుకు వస్త్రం ఇక్కడి ప్రాంతంలో ఏర్పాటు కావడం అభినందనీయమని, నేటి మగువల మనో భావాలు ..ఫ్యాషన్ ట్రెండ్ కు అనుగుణంగా ఫ్యాషన్ మిళిత వస్త్రోత్పత్తులు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. సమకాలిన వస్త్రం బై సింఘానియాస్ డైరెక్టర్ , ఫ్యాషన్ డిజైనర్ శైలేష్ సింఘానియా మాట్లాడుతూ ఫాస్ట్ ఫ్యాషన్ ఉత్పత్తులతో పాటు చీరలు, సమకాలీన దుస్తులు, వైవిధ్యమైన ఫ్యాషన్ అవసరాలకు అనుగుణంగా రెడీ టూ వేర్ వంటి వస్త్రోత్పత్తులకు ప్రత్యేకతగా వస్త్రం అందుబాటులోకి తీసుకువచ్చామని, హైదరాబాద్ లో మరో నాలుగు బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వివరించారు.

# వాస్తుశిల్పికి సృజన అవశ్యం..

## గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ నిపుణుల ఉద్బోధ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : నిర్మాణ రూప కల్పన (ఆర్కిటెక్చరల్ డిజైన్) లో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలు అవశ్యమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐడీ) నిపుణులు అన్నారు.గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ విద్యార్థులు ఇటీవల లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ లో ఐఐఐడీ నిర్వహించిన ఐత్రీ సిరీస్ ఐదవ ఎడిషన్ లో పాల్గొన్నారు.ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అనుభవజ్ఞు లైన నిపుణుల మధ్య వారధిగా ఈ కార్యక్రమం పనిచేయడమే గాక, వారి నుంచి నేర్చుకోవడానికి, నిపుణులతో కొంత సమయం గడపడానికి తోడ్పడింది. నవీన్ పానుగంటి. షమిలా మీరన్, అమిత్ షాలతో సహా పేరొందిన ఆర్కిటెక్ట్ లు తమ వృత్తిపరమైన ప్రయాణాలు, డిజైన్ మెళకువలను విద్యార్థులతో పంచుకున్నారు. తరువాతి తరం వాస్తుశిల్పులను ప్రేరేపించడం, విద్యావంతులను చేయడం యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలకు వారు వివరణాత్మక జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. అంతే కాక, గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ విద్యార్థి సభ్యత్వ ధృవీకరణ పత్రాలను ఇవ్వడం విశేషం. ఆర్కిటెక్చరల్ ఎడ్యుకేషన్,ప్రొఫెషనల్ ఎదుగుదల ..రెండింటినీ ప్రోత్సహిస్తూ ఐఐఐడీ,గీతం ఆర్కిటెక్చర్ స్కూలు మధ్య కొనసాగుతున్న సహకారంలో ఇదో మైలురాయిగా నిలిచిపోనుంది. విద్యార్థులు,నిర్మాణ సంస్థల మధ్య సంబంధాలను పెంపొందించడంలో ఇది మరో విజయవంతమైన చొరవగా గుర్తించబడింది.

# ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు తూర్పు రైల్వే మాల్డా డివిజన్ నుండి సీఐబీ ఆర్డర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎలక్ట్రానిక్ రంగంలో అగ్రగామిగా ఉన్న ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తూర్పు రైల్వే జోన్‌లోని మాల్డా డివిజన్ నుండి సీఐబీ (కస్టమర్ ఇన్ఫర్మేషన్ బోర్డ్స్) అందించడానికి ఆర్డర్‌ను పొందిందనీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఆర్డర్ కింద అభయ్‌పూర్, మాల్డా డివిజన్, తూర్పు రైల్వే స్టేషన్‌లో సీఐబీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.ఇది ఈ కంపెనీకి ఇటీవల వచ్చిన అనేక రైల్వే ప్రాజెక్ట్‌లలో మరో ఒకటి మాత్రమే. గతంలో, ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ సేలం డివిజన్‌లో ఎస్. జి. ఈ, ఎస్.ఏ స్టేషన్లలో టెలికాం ఆధారిత ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు కోసం దక్షిణ రైల్వే జోన్ నుండి అంగీకార పత్రాన్ని పొందింది. అంతేకాకుండా, ఈరోడ్‌లోని ఈ.ఎల్.ఎస్ లో ఫెసినేట్ సేవలను కూడా అందించింది.అంతే కాకుండా, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పశ్చిమ రైల్వే జోన్‌లోని రత్లాం డివిజన్‌లో 14 స్టేషన్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కోసం టెలికాం మెటీరియల్ సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్, కమీషన్ చేయడానికి అంగీకార పత్రం అందుక

## ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాపై మీరు చూపిన ప్రేమ ఎల్లప్పుడూ నాపై ఇలాగే కొనసాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

# జగద్గిరిగుట్ట సిఐ నరసింహాని కలిసిన కమల ప్రసన్న నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నూతన సిఐ నరసింహ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమల ప్రసన్న నగర్ కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్, అసోసియేషన్ సభ్యులు తిరుపతి, బండప్ప, శంకర్, వెంకటేష్, రాఘవులు, రాములు, సుబ్బారావు, దశరథ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి, శాలువతో సత్కరించి, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి దసరా పండుగ శుభాకాంక్షల వెల్లువ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దసరా పండుగ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు సంజీవ రెడ్డి, మాధవరం రామారావు, నాయి నేనీ చంద్రకాంత్ రావు, జిల్లా గణేష్, చంద్రమోహన్ సాగర్, అల్లం మహేష్, క్రాంతి , సురేష్, సూర్యం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నటుడు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన మాజీమంత్రి కేటీఆర్, ఎమ్మెల్యేలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సినీ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం నటుడు రాజేంద్రప్రసాద్ ను ఆయన స్వగృహంలో మాజీమంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గాయత్రి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో పాటు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద, అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శ్రద్ధాంజలి ఘటించి రాజేంద్రప్రసాద్ దంపతులను ప్రమర్శించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

# ఫతేనగర్ కనకదుర్గ ఆలయం నుండి తుల్జాబాల భవాని ఆలయానికి కాలినడకన



బాలానగర్ మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కనకదుర్గ దేవాలయం నుండి భక్తులు ఫతేనగర్ వాసులు కాలినడకతో శ్రీ తుల్జా భవాని అమ్మవారికి మొక్కు బడులతో కొంతమంది భక్తులు కాలినడకతో ప్రారంభించారు. వీరు మూడు నుండి నాలుగు రోజులు నడక ప్రయాణంతో అమ్మవారి దగ్గరికి చేరుకుంటారు. వీరికి అమ్మవారి ఆలయ అర్చకుడు దుర్బల కాశీనాథ్ శర్మ వారికి అమ్మవారి ఆశీస్సులు అందించినారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని వారిని అభినందించారు. అమ్మవారి అనుగ్రహంతో వారు క్షేమంగా వారి వారి గృహానికి రావాలని అమ్మవారిని కోరారు.

# కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలో పాల్గొన్న దాసరి రాహుల్ ప్రదీప్, వేణు మాధవ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, వేణు మాధవ్ నార్నె శ్రీనివాస రావు కు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్సాహంగా 'సిందూర్ ఖేలా' వేడుక



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లో గల బంజారా ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా పూజా ఉత్సవాలలో బిజోయ దశమి రోజున మహిళలు సిందూర్ ఖేలా నిర్వహించారు. ఇది ఒక సంప్రదాయ బెంగాలీ ఆచారం. దుర్గాపూజ చివరి రోజు దుర్గామాతకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించారు. ఈ వేడుకలో ప్రధానంగా మహిళలు ఒకరికి ఒకరు సింధూరం పూసుకున్నారు. దుర్గమ్మకు వీడ్కోలు చెప్పే ఈ సంప్రదాయం ప్రేమ, ఐక్యత, స్త్రీ శక్తికి ప్రతీకగా నిలిచింది. ఈ వేడుకలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుభో విజయా అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రైతులూ... దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
- సన్న రకం దాన్యానికి ప్రభుత్వం రూ 500 బోనస్
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్ :-ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించగా, అన్నదాతలు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం అహ్మదీపూర్ లో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే సన్న రకం ధాన్యానికి రూ 500 బోనస్ ప్రకటించగా, ఈ సీజన్ నుండే వర్తింపజేస్తున్నట్లు





తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు విక్రయించాలని, కేవలం వారం రోజులలోపే రైతుల ఖాతాలలో సర్కార్ ధాన్యం డబ్బులు చెయ్యనున్నట్లు చెప్పారు. గ్రేడ్ ఏ వరి ధాన్యానికి రూ 2320 /బి సాధారణ ధాన్యం రకానికి రూ 2300/బి లు అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, ఆర్ ఐ సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, ఏపిఎం దుర్గాప్రసాద్, సెక్రటరీ కుమారస్వామి, సీసీ పుష్పలత, ఎఫ్ పిసి రవీందర్ చారి, కరుణాకర్, నాయకులు సుఖేందర్ రెడ్డి, అంజా గౌడ్, శివారెడ్డి, ప్రభాకర్, రాజశేఖర్ రెడ్డి, బాలరాజు గౌడ్, బాలగౌడ్ ,డప్పు గణేష్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ని వాసర్ గ్రామంలో ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నీ ఏర్పాటు చేస్తున్నందుకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు మరియు నాయకులు అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మా ప్రాంతానికి ఇంత మంచి స్కూల్ తెచ్చినందుకు మా గ్రామ ప్రజలు మరియు మా తాండా ప్రజలు మీకు ఎప్పటికీ రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అనంతరం గ్రామ ప్రజలు మరియు పెద్దలు అందరు కలిసి ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి మరియు నారాయణఖేడ్ ఆర్డీవో కి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శివాజీ పాటిల్ సంతు పాటిల్ బాల్ రెడ్డి ప్రకాష్ పాటిల్ జైవంత్ వెంకట్ రెడ్డి పండరి రెడ్డి భీమా రెడ్డి జగదీష్ శంకర్ హన్మంతు శంకర్ బాబు పాటిల్ యేషప్ప మాణిక్ శంకర్ బాబు పుండ్లిక్ రాం రావు హరిచంధర్ మాజీ ఎంపీపీ రామ రావు మరియు గ్రామవాసులు మరియు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత వాహనాలకు పోలీస్ సైరన్ బిగించరాదు సిపి. అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.. రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నారని తన దృష్టికి వచ్చిందని సిపి అనురాధ తెలిపారు.సోమవారం రోజున జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ సైరన్ వాహనాలను గుర్తించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. స్పెషల్ డ్రైవ్ లో పోలీస్ సైరన్ (22) తీసివేయడం జరిగిందనీ తెలిపారు. ఇంకా కొన్ని వాహనాలకు ఉన్నట్లు సమాచారం ఉందనే సంబంధిత వాహన యజమానులు పోలీస్ సైరన్ తీసివేయాలని సూచించారు. లేనియెడల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సైరన్ను వారి యొక్క స్వలాభం కోసం వాడుకొని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. పోలీస్ సైరన్ పోలీస్ డిపార్ట్మెంట్ వాహనాలకు, ఎమర్జెన్సీ అంబులెన్స్ కు కొంతమంది స్థానిక ఎమ్మెల్యే, యంపి, వీఐపీ, వీఐపీలకు మాత్రమే ఉంటుందని తెలిపారు. సామాన్య ప్రజా ప్రతినిధి కూడా పోలీస్ సైరన్ బిగించుకొని వారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

సిద్దిపేట జిల్లాలో కార్ డెక్కర్ షాపు యజమానులకు హెచ్చరిక ఎవరైనా వచ్చి పోలీస్ సైరన్ బిగించమని చెబితే బిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అలా బిగించిన షాపు యజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు ప్రెస్ మరియు పోలీస్ అని ముందు వెనకాల రాసుకుని జిల్లాలో తిరుగుతున్నారు వాటిపై కూడా త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలను క్షున్యంగా పరిశీలించి,నిజమైన ప్రెస్ వాళ్ళు



ఎంతమంది ఉన్నారు, ఉంటే వారికి ఐడెంటి కార్డు మరియు అక్రిడేషన్ కార్డు ఉందా లేదా మరియు పోలీస్ అయితే పోలీస్ ఐడెంటి కార్డు ఉందా లేదా పూర్తి వివరాలు కనుక్కొని ఎలాంటి కార్డ్స్ లేని వారి వాహనాలను స్టిక్కర్ తీసివేయడం జరుగుతుందన్నారు. ఒకసారి తీసివేసిన తర్వాత మళ్లీ స్టిక్కర్ పెట్టుకుని తిరుగుతున్నట్లు దృష్టికి వస్తే వారిపై వారి వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, కొమరవెల్లి ఎస్ఐ రాజు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిడబ్ల్యూసి ఎఫ్ సి ఐ గోదాం అందుబాటులోకి తీసుకొని వచ్చాం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి.....జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు సిడబ్ల్యూసి ఎఫ్ సి ఐ గోదాం అందుబాటులోకి తీసుకువచ్చామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం మెదక్ పట్టణంలో సిడబ్ల్యుసి గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిల్లర్లు ఎ.ఫ్సీ.ఐకు బియ్యం అందజేయడం ప్రతిసారి వారి నుండి సమస్యల ఉత్పన్నమవుతున్న సందర్భంలోఈ సమస్య నుండి బయటపడేందుకు. జిల్లాలో సి డబ్ల్యూ సి గోదాం నిర్మించుకొని ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు, జిల్లాలో మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం రికవరీ కూడా చాలా సులభతారం కావడానికి ఈ గోదాం సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ ఎఫ్ సి ఐ అధికారులు,మరియు మిల్లర్లు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



మర్కుక్ మేజర్ న్యూస్ : తప్పిపోయిన చిన్నారులను మర్కుక్ పోలీసులు పట్టుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. బీహార్ కు చెందిన నిఖిలేష్ విశాల్ నిర్మల మూడు చింతలపల్లి గ్రామంలో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. మండలంలోని కర్కపట్ల గ్రామంలో ఆదివారం కూరగాయల మార్కెట్ కు నిసా శివా శివాని తో కలిసి కూరగాయలు కొనుక్కోవడానికి వచ్చారు. ఈ క్రమంలోనే తప్పిపోయారు వారు ఏడ్చుకుంటూ కనిపించడంతో అక్కడే ఉన్న మర్కుక్ పోలీసులు వారిని గమనించి చిన్నారులను అడగడంతో తమ తల్లిదండ్రులు కనిపించడం లేదని చెప్పారు. వెంటనే వారిని ఆదివారం సాయంత్రం గ్రామపంచాయతీలో పడుకోబెట్టి సోమవారం మర్కుక్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. వారి తల్లిదండ్రులు ఉంటున్న మూడు చింతలపల్లి గ్రామానికి వెళ్లి పోలీసులు సమాచారం ఇచ్చారు. అనంతరం గురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు

## కాటా శ్రీనివాస్ గౌడ్'ను కలిసిన కార్మిక నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:దసరా పండుగను పురస్కరించుకొని పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్'ని సోమవారం రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్'ని వరప్రసాద్ రెడ్డి ఘనంగా సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపాలిటీలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను కాటా శ్రీనివాస్ గౌడ్'కు వివరించారు.ఈ కార్యక్రమంలో పఠాన్చెరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ టి.భాస్కర్, స్థానిక నాయకులు చక్రపాణి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.